పోయిరా 'దుర్గమ్మ'.. పోయి రావమ్మా..!

డప్పు చప్పళ్లు.. యువత కోలాటాలు.. చిన్నారుల కేరింతలు.. అదిరేటి డీజే సౌండ్స్.. ఇలా, ఆదివారం దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్రలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కన్నుల పండువగా సాగాయి. తొమ్మిది రోజులపాటు విశేష పూజలందుకుని తమ ఇళ్ల ముంగిటకు వచ్చిన దుర్గమ్మ తల్లి శోభాయాత్ర వాహనం ముందు భక్తులు భక్తి శ్రద్ధలతో నీళ్లు పోసి, అమ్మవారికి మొక్కుకున్నారు. టెంకాయలు, గాజులు సమర్పించి ఆశీర్వచనాలు అందుకున్నారు. – నెట్‌వర్క్

రఘునాథపాలెం : వీవీ పాలెం బోడ్రాయి సెంటర్‌లో..

కూసుమంచి : దుర్గామాత ఊరేగింపులో మహిళల డ్యాన్స్

కారేపల్లి : శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లి : అమ్మవారి వద్ద పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ కూసంపూడి

మధిర : వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు


చింతకానిలో ఆయుధపూజ చేస్తున్న ఎస్సై నాగుల్‌మీరా

ముదిగొండ : ముత్తారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రఘునాథపాలెం: శోభాయాత్ర

వీ వెంకటాయపాలెంలో నరకాసుర దహనం

ఖమ్మం రూరల్ : ఇందిరమ్మకాలనీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు

ఎర్రుపాలెం : జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

నేలకొండపల్లిలో దసరా నవరాత్రి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

కోటమైసమ్మ జాతరకు పోటెత్తిన భక్తజనం

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

ఎమ్మెల్యేలకు స్వాగతం పలుకుతున్న ఆలయ చైర్మన్

కారేపలి, అక్టోబర్ 13: మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలోని కోటమైసమ్మ జాతరకు శని,ఆదివారాల్లో భక్తులు భారీగా తరలివచ్చారు. దసరా సెలవులు ముగుస్తుండడంతో భక్తులు కుటుంబ సమేతంగా జాతరకు తరలివచ్చారు. వైరా, ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్‌నాయక్, కోరం కనకయ్య కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, దేవాదాయశాఖ అధికారి కొండకింది వేణుగోపాలచార్యుల పర్యవేక్షణలో అర్చకులు కొత్తలంక కైలాసశర్మ, బైరవబొట్ల సాయిరామ్‌శర్మ, కొత్తలంక శంకర్ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పెనుబల్లి : కప్పలబంధం పూర్వవిద్యార్థులు

ఎర్రుపాలెం : పూర్వ విద్యార్థులు

పెనుబల్లి, అక్టోబర్ 13: కల్లూరు మండలం కప్పల బంధం పాఠశాలలో 1957 నుంచి 2024 వరకు చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఒకేచోట కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా రోజంతా గడిపారు. పాఠశాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరించేందుకు తీర్మాణం చేశారు. పూర్వ విద్యార్థులు మెజిస్ట్రేట్ గోపాలరావు, రిటైర్డు ఎస్సీ శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవ్యాది పిన్నమనేని జానకీరామారావు, జీ.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, అక్టోబర్13: మండలంలోని భీమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2012లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఒకేచోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. చదువు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం : ఎమ్మెల్యే రాగమయి

ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 13: మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో సింగరేణి బాంబు బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు నష్టపోయిన ఎస్సీ, బీసీ కాలనీ ప్రజలకు సింగరేణి సహకారంతో ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు. విజయదశమి సందర్భంగా శనివారం ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 15 సంవత్సరాలుగా పరిష్కారం కాని కిష్టారం గ్రామ సింగరేణి బాధితుల సమస్యలను పరిష్కరించిన మంత్రులు, సింగరేణి సీఎండీకి కృతజ్ఞతలు తెలిపారు.

పాల ఉత్పత్తులతో ఆర్థికంగా ఎదగాలి

సత్తుపల్లి, అక్టోబర్ 13: సత్తుపల్లి పరిసర ప్రాంతాల రైతులు నాణ్యమైన పాల ఉత్పత్తులతో ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలతో పాడి పరిశ్రమలను రైతులు ఉపయోగించుకొని నాణ్యమైన పాల ఉత్పత్తులను తయారు చేసేందుకు దోహదపడాలన్నారు. గాంధీనగర్ సమీపంలో ఆదివారం విజయ పాల డెయిరీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్‌చైర్మన్ తోట సుజలరాణి, మున్సిపల్ కౌన్సిలర్లు, కమల్‌పాషా పాల్గొన్నారు.

కారు పల్టీ.. నలుగురికి గాయాలు

కూసుమంచి, అక్టోబర్ 13: సూర్యాపేట–ఖమ్మం రహదారిపై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైన ఘటన కూసుమంచి మండలం మునిగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం అజీజ్ గల్లికి చెందిన ఒక కుటుంబం కారులో హైదరాబాద్‌లో వివాహానికి హాజరై తిరిగి వస్తుండగా తెల్లవారు జామున మునిగేపల్లి క్రాస్ రోడ్డు వద్దకు రాగానే డ్రైవర్ అతి వేగంతో రావడంతో కారు రోడ్డు కిందకు దిగి పల్టీ కొట్టింది. సయ్యద్ మోయినుద్దీన్ అలీ, షఫీ, నుర్జహాన్, హీమిద్ ఖాన్, డ్రైవర్ మహ్మద్ షఫీర్ అహ్మద్ ఉన్నారు. వీరిలో మోయినుద్దీన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. హైవే పెట్రోలింగ్ వాహనం కూసుమంచిలో పోలీసులు కలిసి ప్రమాదానికి గురైన కారులో ఇరుక్కొని పోయిన వారిని బయటకు తీశారు. గాయపడిన వారిని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కూసుమంచి ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎగుమతి, దిగుమతి పనులు స్థానికులకే ఇవ్వాలి

చింతకాని, అక్టోబర్ 13: ఖమ్మం నగరం సమీపంలోని పందిళ్ళపల్లి రైల్వేస్టేషన్‌లో ఎగుమతి, దిగుమతి పనులు స్థానికులకే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకుడు యర్రా శ్రీకాంత్ ఆదివారం అన్నారు. మండల పరిధిలో పందిళ్ళపల్లి రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీఐటీయూ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.

చేబ్రోలుకు నివాళి

బోనకల్లు, అక్టోబర్ 13: మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు సైదులు (41) శుక్రవారం రాత్రి మృతిచెందారు. మాజీ జడ్పీటీసీ బాణోతు కొండ సైదులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో బాధావత్ హుస్సేన్, నీలకంఠం రాము, తేళ్లూరి రమేష్, రంగా జనార్దన్, ఆదినారాయణ, జీ రమేష్, శ్రీను, రమేశ్, నాగేశ్వరరావు ఉన్నారు.

వృద్ధ దంపతులు ఆత్మహత్య

ఎర్రుపాలెం, అక్టోబర్ 13: అనారోగ్యం కారణంగా వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై పీ.వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. రేమిడిచర్ల గ్రామానికి చెందిన ధనేకుల సాంబశివరావు(72) సరోజిని(65) అనే వృద్ధ దంపతులు అనారోగ్య కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్‌నోట్ రాసి తమ స్వగృహంలో శనివారం రాత్రి కలుపుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

ఎర్రుపాలెం, అక్టోబర్ 13: మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రంథాలయానికి భీమవరం గ్రామానికి చెందిన కేపీఆర్. హోమ్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి గ్రూప్స్ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల కోసం రూ.12 వేల విలువ చేసే పుస్తకాలను వితరణగా అందజేశారు. జంగా పుల్లారెడ్డి, శీలం అక్కిరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, యన్నం సత్యనారాయణరెడ్డి, వేమిరెడ్డి రామిరెడ్డి, నరాల సాంబశివారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, కోనసాయి, శివనాగిరెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు అందజేత

ఎర్రుపాలెం, అక్టోబర్ 13: మండల పరిధిలోని భీమవరం గ్రామంలో శనివారం కే.పీ.ఆర్.హోమ్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి తన సొంత స్థలంలో 8 మంది పేదలకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున కేటాయించిన ఇంటి స్థలాల పట్టాలను అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని చేతుల మీదుగా అందజేశారు.

టీఎన్‌జీవోస్ యూనిట్ కార్యవర్గం ఎన్నిక

తిరుమలాయపాలెం, అక్టోబర్ 13: టీఎన్‌జీవోస్ ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండల యూనిట్ కార్యవర్గం ఎన్నికల శనివారం జరిగింది. సంఘం ఖమ్మం రూరల్ యూనిట్ ప్రెసిడెంట్‌గా సైదులు, కార్యదర్శిగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడుకు చెందిన గందసిరి లింగమూర్తి ఎన్నికయ్యారు.

కానిస్టేబుల్ ఆత్మహత్య

సాగర్ (ఫైల్)

గంజాయి కేసులో ఇరికించారంటూ సెల్ఫీ వీడియో

సారపాక, అక్టోబర్ 13: బూర్గంపహాడ్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ సస్పెన్షన్‌కు గురైన ఓ కానిస్టేబుల్ కలుపుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా ఏన్కూరుకు చెందిన భూక్యా సాగర్ (34) 2013 బ్యాచ్ చెందిన కానిస్టేబుల్. 8 నెలల క్రితం వరకు భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేశాడు. ఆ సమయంలో బూర్గంపహాడ్ స్టేషన్‌లో గంజాయి మాయమైన ఘటనలో సాగర్‌కు సంబంధం ఉందంటూ అప్పటి పోలీసులు అధికారులు కేసు పెట్టడంతో జైలుకు వెళ్లాడు. అయితే ఆ సమయంలో పోలీసు ఉన్నతాధికారులు సాగర్‌ను సస్పెండ్ చేశారు. అయితే తాజాగా దసరా రోజున శనివారం ఉదయం 12 గంట ల సమయంలో స్వగ్రామమైన ఏన్కూరులో క లుపుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు తొలుత ఖమ్మం, అక్కడి నుంచి సికింద్రాబాద్ తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు.

సెల్ఫీ వీడియో..

ఇదిలా ఉండగా తన ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను సాగర్ ఓ సెల్ఫీ వీడియోలో వివరించారు. బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సమయంలో అప్పటి అధికారులు.. బూర్గంపహాడ్‌కు చెందిన మరో వ్యక్తి ద్వారా బయటి వ్యక్తులతో గంజాయి అమ్మించేవారని ఆ వీడియోలో సాగర్ ఆరోపించారు. బయటి వ్యక్తుల ద్వారా గంజాయి విక్రయించే వారని, ఈ కార్యకలాపాలకు తన ఫోన్‌ను వాడుతూ తనను ఆ కేసులో ఇరికించారని, తన సస్పెన్షన్‌కు కారణమయ్యారని అందులో ఆరోపించారు. అందువల్లనే మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సెల్ఫీ వీడియో జిల్లాలో వైరల్ అయింది. కాగా, 'రేవంతన్నా.. నా భార్యా పిల్లలకు, అమ్మానాన్నకు న్యాయం చేయండన్నా. ఈ కేసు విచారణ జరిపించండన్నా.' అంటూ చికిత్స పొందుతూ తీసిన మరో వీడియో కూడా ఆదివారం సాయంత్రం విడుదలైంది.

కేసు నమోదు..

సాగర్ మృతిపై ఏన్కూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్లు ఎస్సై రఫీ తెలిపారు. తన కుమారుడు సాగర్ బూర్గంపహాడ్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసేవాడని, ఆ సమయంలో పనిచేసిన అధికారులు సంతోశ్, రాజ్‌కుమార్, సత్యనారాయణ సహా మరో వ్యక్తి నాని కలిసి ప్రణాళిక ప్రకారం తన కుమారుడిని గంజాయి కేసులో ఇరికించారని, కులపేరుతో దూషించారని పేర్కొంటూ అతడి తండ్రి కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సింగరేణి బాధితులకు న్యాయం చేస్తాం..

డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సత్తుపల్లి, అక్టోబర్ 13: సింగరేణి బ్లాస్టింగ్ వల్ల ఇళ్లను పరిశీలించి వాటి మరమ్మతులు, ఇళ్లను నిర్మించేందుకు ఓపెన్‌టెండర్లను దెబ్బతిన్న ఇళ్ల బాధితులకు న్యాయం చేస్తామని పిలిచి వాటికి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆయన వెంట జేవీఆర్ ఓసీ పీవోలు ప్రహ్లాద, నరసింహారావు, తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీలో శనివారం సింగరేణి అధ్వర్యంలో చేపట్టిన డీవో చిన్ననాగేశ్వరరావు, కమిషనర్ రవిబాబు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌విజయ్‌కు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి శంకుస్థాపన మార్, అధికారులు, నాయకులు ఉన్నారు.

డిప్యూటీ సీఎం భట్టికి ఘనస్వాగతం

వైరాటౌన్, అక్టోబర్ 13: మధిర నుంచి అశ్వారావుపేట పర్యటనకు వెళ్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వైరా రింగు రోడ్డ సెంటర్‌లో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, విక్రమార్క శనివారం ఆవిష్కరించారు.

'పండుగ అల్లుడు' పుస్తకం ఆవిష్కరణ

మధిర, అక్టోబర్ 13: మధిర సాంస్కృతిక సారథి, నటుడు, రచయిత బాబ్లా రచించిన బాల సాహిత్యం నాటికల 5వ పుస్తకం 'పండుగ అల్లుడు' పుస్తకాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం ఆవిష్కరించారు.

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు..

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

40 లక్షలు ఖర్చవుతుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడి

షేక్ జావిద్(ఫైల్)

కొణిజర్ల, అక్టోబర్ 13: రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం అది. విధి ఆడిన నాటకంలో ఆ కుటుంబం కకావికలమైంది. తోటి స్నేహితులతో కలిసి సరదాగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఆ యువకుడికి రోడ్డుకు అడ్డుగా పడి ఉన్న చెట్టు కొమ్మ యమపాశమైంది. మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన షేక్ జాన్ మియా, హసినా దినసరి కూలీ పనులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కొడుకు షేక్ జావిద్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బతుకమ్మ నిమజ్జనం వేడుకలను చూసేందుకు తోటి మిత్రుడి ద్విచక్ర వాహనంపై పగిడేరు వద్దకు వెళ్లాడు. తీగలబంజర సమీపంలో రోడ్డుకు అడ్డుగా పడి ఉన్న చెట్టుకొమ్మను గమనించక కొమ్మును ఢీకొని ఇరువురు రోడ్డుపై పడిపోయారు. దీంతో జావిద్ తలకు తీవ్రగాయాలు కాగా అపస్మారక స్థితికి చేరుకున్నాడు. హుటాహుటిన ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. రూ.40 లక్షల వరకు ఖర్చవుతుందని, అయినప్పటికీ గ్యారెంటీ తెలపలేమని వైద్యులు తెలపడంతో ఆ కుటుంబం ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉంది. వెంటిలేటర్‌పై రోజుకు రూ.1.60 లక్షలు వెచ్చించి చికిత్స అందిస్తున్నారు. వైద్య ఖర్చులు భరించలేక, చేతి కొచ్చిన కొడుకును వదులుకోలేక కుటుంబం రోధిస్తున్న తీరు చూపరులను సైతం కంటతడి పెట్టిస్తుంది. ప్రస్తుతం తమ చేతిలో చిల్లిగవ్వ కూడా లేదని వారు తీవ్ర మనోవేదనకు లోనవుతున్నారు. ఇప్పటికే తోటి స్నేహితులు, చుట్టుపక్కల వారు కొంత సాయం అందించారు. తమ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం సాయం కోసం ఎదురు చూస్తున్నారు. సాయం చేయదల్చుకున్న వారు 6302760491 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా కోరుతున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

★I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN
NTK-325721

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బీకేఎంయూ మహాసభను జయప్రదం చేయండి

వేంసూరు, అక్టోబర్ 13: వేంసూరు మండల రైతువేదిక వద్ద సోమవారం జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) మండల మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకులు రామలక్ష్మి, మండల కార్యదర్శి లోక వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళి

సత్తుపల్లి, అక్టోబర్ 13: ప్రొఫెసర్ సాయిబాబా శస్త్రచికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందడం పేద వర్గాలు, కార్మిక వర్గాలకు తీరని నష్టమని, ఆయన మృతికి సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ నాయకులు గంటా శ్రీనివాస్, శ్రీనివాస్, తాటి రాజు ఆదివారం ఒక ప్రకటనలో నివాళి అర్పించారు.

కొణిజర్ల, అక్టోబర్13: ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ వైరా సబ్‌డివిజన్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

పిచ్చికుక్క స్వైర విహారం

సత్తుపల్లి, అక్టోబర్ 13: సత్తుపల్లిలో శనివారం ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేయడంతో 30 మందికి గాయాలయ్యాయి. విద్యానగర్ రోడ్డు నుంచి ఎస్‌బీఐ బ్యాంకు వరకు రహదారిపై పిచ్చికుక్క స్వైర విహారం చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వారికి చికిత్స చేశారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది, స్థానికులు ఆ పిచ్చికుక్కను చంపివేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

సంతలో తేనెటీగల దాడి

కారేపల్లి, అక్టోబర్ 13: కారేపల్లి వేంకటేశ్వర దేవస్థానం వారాంతపు సంతలో ఆదివారం తేనెటీగలు దాడి చేశాయి. సంత జరుగుతుండగా తేనెటీగలు ఒక్కసారిగా జనాలపై సంతకు వచ్చిన మేకలు, గొర్రెలపై వచ్చి దాడి చేశాయి. తేనెటీగల దాడిలో రెండు మేకలు అక్కడికక్కడే మృతిచెందగా, నలుగురికి గాయాలయ్యాయి. గాయాలైన వారిని స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. గాయపడిన వారిలో తులిశ్వాసతండాకు చెందిన వాంకుడోతు సుక్యా, గుంపెళ్లగూడెనికి చెందిన ధారావత్ లాలు, కారేపల్లికు చెందిన అజ్మీరా జుంకీలాల్, రాజలింగాలకు చెందిన కొమ్మినేని శ్రీనివాస్ ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 13: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు పెసర ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమంలో నిర్వాహకులు సన్మానించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు నుంచి జ్ఞాపికను ప్రభాకర్‌రెడ్డి అందుకున్నారు.

ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పునఃప్రతిష్ట

సత్తుపల్లి, అక్టోబర్ 13: పట్టణంలోని హనుమాన్‌నగర్‌లోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొని ఆదివారం ఆలయ పునఃప్రతిష్టకు భూమిపూజ చేశారు. తుమ్మల తనయుడు యుగంధర్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, భక్తులు పాల్గొన్నారు.

ఫైనాన్స్ గ్రూప్ వేధింపులతో ఆత్మహత్య

రఘునాథపాలెం, అక్టోబర్ 13: ప్రైవేటు ఫైనాన్స్ గ్రూప్ సభ్యుల వేదింపులు తట్టుకోలేని ఓ వ్యక్తి సాగర్ కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఖానాపురం హవేలి సీఐ భానుప్రకాశ్ తెలిపిన వివరాలు.. వైఎస్ఆర్ నగర్ కాలనీ నివాసి తాటికొండ వెంకటనారాయణ, మరికొందరితో కలిసి గ్రూపుగా ఏర్పడి. వైరాలోని స్పందన ప్రైవేట్ ఫైనాన్స్‌లో లోన్ తీసుకున్నాడు. గత నెల ఆర్థిక ఇబ్బందుల కారణంగా వాయిదా చెల్లించలేకపోయాడు. దీంతో తోటి గ్రూపు సభ్యులైన బాజోజు గోపి, భాజోజు ఉమా, జయశ్రీ, నాగేశ్వరరావు, ముత్యాల మాధవి, సామి కలిసి శనివారం ఉదయం వెంకటనారాయణ ఇంటికి వచ్చి, లోన్ వాయిదా చెల్లించాలని ఒత్తిడి చేశారు. చెల్లించకపోతే తమతోపాటు వైరా రావాలంటూ బలవంతంగా తీసుకెళ్లారు. వారు ఖమ్మం నుంచి బస్సులో వైరా బయల్దేరారు. ఎస్ఆర్ గార్డెన్ వద్ద బస్సు ఆగగానే, తాటికొండ వెంకటనారాయణ(49) భయంతో కిందకు దూకి, పరిగెత్తుకుంటూ వెళ్లి, అక్కడకు సమీపంలోగల సాగర్ కాలువలో దూకాడు. పోలీసులు ఆదివారం మృతదేహాన్ని గుర్తించి, అన్నం ఫౌండేషన్ బృందం సాయంతో బయటకు తీశారు. మృతుడి భార్య గోవిందమ్మ ఫిర్యాదుతో కేసు నమోదైంది.

పీడీఎస్‌యూ 'పోరాట పాట' ఆవిష్కరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 13: పీడీఎస్‌యూ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కొమిరా వెంకన్న రాసిన పాటను నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో శనివారం సీపీఐ–ఎంఎల్(మాస్‌లైన్) రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న ఆవిష్కరించారు. కాకి భాస్కర్, ఆవుల అశోక్, రాయల రవికుమార్, మనోహర్, విజయ్, సుగుణారావు, ఝాన్సీ, పృథ్వి, సురేష్, లక్ష్మణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

గొర్రెల మందపైకి దూసుకెళ్లిన కారు

కూసుమంచి, అక్టోబర్ 13: సూర్యాపేట–ఖమ్మం జాతీయ రహదారి పై ఆదివారం రాత్రి గొర్రెల మందపైకి అతి వేగంగా వస్తున్న కారు దూసుకెళ్లడంతో 15 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాయకన్‌గూడేనికి చెందిన కాసాని వెంకయ్య రోజులానే గొర్రెలు మేపుకొని ఇంటికి తిరిగి వస్తు